# కాంగ్రెస్‌కు ఓటు వేస్తే మళ్లీ కష్టాలే..



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## బీఆర్ఎస్‌తోనే నిరుపేదలకు లబ్ధి ..

**జడ్పీటీసీ శ్రీనాథ్‌రెడ్డి**

కేసముద్రం, నవంబర్ 5: బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉంటేనే పేదలకు లబ్ధి కలుగుతుందని జడ్పీటీసీ రావుల శ్రీనాథ్‌రెడ్డి అన్నారు. మండలంలోని అమినాపురం గ్రామంలో కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతూ ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో ఏ ముఖ్యమంత్రి ప్రవేశపెట్టని రైతుబంధు, రైతు బీమా, కల్యాణ లక్ష్మి, 24 గంటల విద్యుత్ సరఫరా, కేసీఆర్ కిట్, ఆసరా పెన్షన్లు వంటి పథకాలు ప్రవేశపెట్టి పేదలకు అండగా నిలిచారన్నారు. మరోసారి బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే ఎకరానికి రూ.16 వేలు, రూ.400లకే గ్యాస్, సౌభాగ్యలక్ష్మి ద్వారా మహిళలకు నెలకు రూ.3వేలు, ప్రతి కుటుంబానికి రూ.5లక్షల బీమా, రూ.15లక్షల వరకు ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఇలాంటి పథకాలు ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. కార్యక్రమంలో సర్పంచ్ పురం రాజమణి, పార్టీ మండల అధ్యక్షుడు నజీర్ అహ్మద్, తరాల సంపత్, సోలాపురపు యాకూబ్‌రెడ్డి, పురం రమేశ్, పాయిరాల శరత్, యుగేంధర్ పాల్గొన్నారు.



స్వాధీనం చేసుకున్న డ్రమ్ములను చూపుతున్న ఎక్సైజ్ అధికారులు

## గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ దాడులు

ఇనుగుర్తి, నవంబర్ 5: మండలంలోని లాలుతండాలో గుడుంబా స్థావరాలపై ఆదివారం ఎక్సైజ్ అధికారులు దాడులు చేశారు. 2వేల లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంస్వం చేసి ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ భిక్షపతి తెలిపారు. గుడుంబా తయారు చేసినా, విక్రయించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గుడుంబా వల్ల అనేక మంది యువకులు చిన్నతనంలోనే మరణిస్తున్నారని, దీంతో వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని పేర్కొన్నారు. ఇప్పటికైనా గుడుంబా తయారీదారులు తమ విధానాలను మార్చుకోవాలని కోరారు. దాడుల్లో హెడ్‌కానిస్టేబుల్ బుచ్చయ్య, కానిస్టేబుళ్లు బొబ్బల నరేశ్, సుధాకర్, నందకిశోర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు, రేపు మండలస్థాయి కళాఉత్సవ పోటీలు

హనుమకొండ సిటీ, నవంబర్ 5: ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో 9 నుంచి 12వ తరగతి విద్యార్థులకు సోమ, మంగళవారం మండల స్థాయి కళాఉత్సవ పోటీలు నిర్వహించనున్నట్లు హనుమకొండ జిల్లా విద్యాశాఖధికారి అబ్దుల్ హై ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాల స్థాయిలో ఎంపిక చేసిన విద్యార్థులను మండల, జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొనేలా ఉపాధ్యాయులు చూడాలన్నారు. మండలస్థాయి పోటీలకు ఎంఈవోలు మండలానికి ఒక హెచ్ఎంకు ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. మండలస్థాయికి ఎంపికైన విద్యార్థులకు ఈ నెల 9, 10వ తేదీలో జిల్లాస్థాయిలో పోటీలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. విద్యార్థులు గైడ్ టీచర్ సహాయంతో తర్ఫీదు పొంది ఈ పోటీల్లో పాల్గొనాలని సూచించారు. సంప్రదాయ గాత్ర సంగీతం, సంప్రదాయ జానపద గాత్ర సంగీతం, వాయిద్యాలకు సంబంధించిన సంగీతం, సంప్రదాయ నృత్యం, జానపద నృత్యం, విజువల్ ఆర్ట్స్ టు డైమెన్షనల్, విజువల్ ఆర్ట్స్ త్రీ డైమెన్షనల్, స్వదేశీ బొమ్మలు ఆటలకు సంబంధించిన కృతుల తయారీ, డ్రామా సోలో యాక్టింగ్ (ఏకపాత్రాభినయం), వంటే పది అంశాల్లో ఈ పోటీలు ఉంటాయని పేర్కొన్నారు. వివరాలకు ప్రోగ్రాం ఇన్‌చార్జి ఏ మధుసూదన్‌రెడ్డిని 9849834110 నంబర్‌లో సంప్రదించాలన్నారు.

## 8న జేఎన్ఎస్‌లో బాక్సింగ్ ఎంపికలు

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 5: ఈ నెల 8న హనుమకొండలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం(జేఎన్ఎస్)లోని బాక్సింగ్ హాల్‌లో డిస్ట్రిక్ట్ జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ హనుమకొండ, వరంగల్ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా సీనియర్స్ పురుషుల బాక్సింగ్ ఎంపికలు నిర్వహించనున్నట్లు ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎడ్ల సురేందర్ తెలిపారు. ఆసక్తిగల క్రీడాకారులు బర్త్ సర్టిఫికేట్, ఆధార్, హెపటైటిస్, హెచ్ఐవీ, మెడికల్, ఫిట్‌నెస్ సర్టిఫికెట్లతో హాజరు కావాలని, ప్రవేశ రుసుం రూ.100 ఉంటుందన్నారు. ఎంపికైన వారు ఈనెల 13, 14వ తేదీల్లో హైదరాబాద్‌లో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారనారు.

- అభివృద్ధి చేసిన బీఆర్ఎస్‌కు పట్టం కట్టాలి
- సీఎం కేసీఆర్ సారథ్యంలోనే అర్హులకు సంక్షేమ ఫలాలు
- శంకర్‌నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి
- బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సతీమణి సీతామహాలక్ష్మి



బీఆర్ఎస్ మ్యానిఫెస్టో కరపత్రాలు అందిస్తూ ఓటు అభ్యర్థిస్తున్న సీతామహాలక్ష్మి, నాయకులు

ఇనుగుర్తి, నవంబర్ 5: వారెంటీ, గ్యారెంటీలు లేని కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే ప్రజలకు మళ్లీ కష్టాలే మిగులుతాయని, అభివృద్ధి 60 ఏండ్ల వెనక్కి వెళ్తుందని, సబ్బండ వర్గాల సంక్షేమానికి కృషి చేస్తున్న బీఆర్ఎస్‌కు పట్టం కట్టాలని మహబూబాబాద్ అభ్యర్థి, ఎమ్మెల్యే శంకర్‌నాయక్ సతీమణి సీతామహాలక్ష్మి అన్నారు. సీఎం కేసీఆర్ ప్రకటించిన ఎన్నికల మ్యానిఫెస్టో కరపత్రాలతో ఆదివారం మండల కేంద్రంలో ప్రతి ఇంటికి వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ సహకారంతో మహబూబాబాద్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన బానోత్ శంకర్‌నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు మోసపూరిత వాగ్దానాలతో వస్తున్నారని, వారి మాటలను నమ్మి ప్రజలు మోసపోవద్దని సూచించారు. ఆయా పార్టీలు పాలిత ప్రాంతాల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేసి, ఇక్కడ ఓటు అడగాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో కాంగ్రెస్‌కు ఓట్లు అడిగే హక్కు లేదని, అభివృద్ధి చేసిన ఒక్క బీఆర్ఎస్‌కే ఆ హక్కు ఉన్నదని వివరించారు. అనంతరం యాదవకాలనీకి చెందిన సుమారు 50 మంది బీఆర్ఎస్‌లో చేరగా, వారికి పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బొబ్బిలి మహేందర్‌రెడ్డి కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో సర్పంచులు దార్ల రామ్మూర్తి, మామిడి శోభన్, ఎంపీటీసీ పింగిలి రజితా శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్సీ గండు సావిత్రమ్మ, ఉపసర్పంచ్ గుండ్రపెల్లి దేవేందర్, గ్రామ అధ్యక్షుడు బేతమల్ల చంద్రయ్య, పార్టీ ప్రధాన కార్యదర్శి గండు నాగన్న, సీనియర్ నాయకులు పప్పుల వెంకన్న, నవనందుల శ్రీనివాస్, గాడుదుల రాజన్న, యూత్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ముత్యాలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

మానుకోట బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్యెల్యే బానోత్ శంకర్‌నాయక్ భారీ మెజార్టీతో గెలవాలని మండలంలోని చిన్ననాగారం ముత్యాలమ్మతల్లి ఆలయంలో బీఆర్ఎస్ నాయకులు ఆదివారం పూజలు చేశారు. పార్టీ గ్రామ యూత్ అధ్యక్షుడు ఉడుత అనిల్ యాదవ్, మండల యూత్ సమన్వయకర్త వడపెల్లి సందీప్, సోషల్ మీడియా ఇన్‌చార్జి బైరు వినయ్‌గౌడ్ ఆధ్వర్యంలో యూత్ నాయకులు అమ్మవారికి పూజలు చేసి 101 కొబ్బరికాయలు కొట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ.. మహబూబాబాద్ అభివృద్ధి ప్రదాత శంకర్‌నాయక్ అని, మెడికల్, ఇంజినీరింగ్, అగ్రికల్చర్ కళాశాలలను మంజూరు చేపించి విద్యాహబ్‌గా మార్చారని తెలిపారు. పట్టణాల్లో పేద విద్యార్థులు అద్దెలు కట్టలేక చదువులు మధ్యలోనే మానేసేవారని, ఇప్పుడు మానుకోట యువతకు అలాంటి పరిస్థితి లేదన్నారు. అన్ని రకాల కళాశాలలు ఏర్పాటుచేసి యువత సొంత జిల్లాలో చదువుకునే సదావకాశాన్ని ఎమ్మెల్యే శంకర్‌నాయక్ కల్పించారని వివరించారు. యువత కారు గుర్తుకు ఓటు వేసి శంకర్‌నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ గ్రామ ఉపాధ్యక్షుడు చెడుపాక సురేశ్, ప్రధాన కార్యదర్శి చెడుపాక యాకూబ్, కముటం నాగేందర్, బైరు భద్రయ్య, గుర్రం రాజేశ్, వడపెల్లి సాయి, వినయ్, మురళి, సంతోష్, నరేశ్ పాల్గొన్నారు.



కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న సీతామహాలక్ష్మి



ఆలయంలో పూజలు చేస్తున్న యూత్ నాయకులు

## ప్రశాంత ఎన్నికలకు ప్రజలు సహకరించాలి

**ఇనుగుర్తిలో సీఐ రమేశ్ ఆధ్వర్యంలో పోలీస్, బీఎస్ఎఫ్ బలగాల కవాతు**

ఇనుగుర్తి, నవంబర్ 5: ఎస్పీ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని పురవీధుల్లో పోలీస్ సిబ్బంది, కేంద్ర బలగాలతో కలిసి ఆదివారం ఎస్సై కోగిల తిరుపతి, సీఐ రమేశ్ ఆధ్వర్యంలో కవాతు నిర్వహించారు. అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేలా ప్రజలు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా ఎస్సై తిరుపతి మాట్లాడుతూ.. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో కొనసాగడానికి అన్నివర్గాల ప్రజలు సహకరించాలని, శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు. ముఖ్యంగా యువత ఎటువంటి అవాంఛనీయ సంఘటనల్లో పాల్గొనవద్దని సూచించారు.



ఇనుగుర్తి: కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

***కేసముద్రంలో..***

కేసముద్రం: మండల కేంద్రంలో ఆదివారం పోలీసులు కవాతు నిర్వహించారు. గాంధీ సెంటర్ నుంచి పూలే విగ్రహం వరకు పోలీసులు ర్యాలీగా వెళ్లారు. ఈ సందర్భంగా సీఐ రమేశ్ మాట్లాడుతూ.. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు, ప్రజలకు విశ్వాసం కల్పించేందుకు కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించినట్లు తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా ముందస్తుగా చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్సై తిరుపతి, పోలీసులు పాల్గొన్నారు.

## అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 5: మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని నూకల రామచంద్రారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపక పోస్టులకు అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ రాజు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలలో వాణిజ్య శాస్త్రంలో 1, తెలుగులో 1 పోస్టు ఖాళీగా ఉన్నాయని, సంబంధిత సబ్జెక్టులో 55 శాతం మార్కులతో పోస్ట్ గ్రాడ్యుయేషన్ ఉత్తీర్ణత అయిన వారు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. నెట్, సెట్ అర్హత ఉన్న వారికి మొదటి ప్రాధాన్యత ఉంటుందని, ఈనెల 7వ తేదీ వరకు కళాశాలలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. 8న ఇంటర్వ్యూ నిర్వహిస్తామని, మరింత సమాచారం కోసం కళాశాలలో సంప్రదించాలని సూచించారు.



యాకమ్మకు అవార్డు అందిస్తున్న రచయితలు

## యాకమ్మకు ఉత్తమ రచయిత అవార్డు

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 5: మానుకోట పట్టణానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయురాలు తాళ్లపల్లి యాకమ్మకు ఉత్తమ రచయిత అవార్డు లభించింది. ఆదివారం హైదరాబాద్‌లోని దుర్గాబాయి కళాశాల లిట్రసీ హౌస్‌లో నిర్వహించిన నీలి మేఘాల వేడుకలో తోట అపర్ణ, సత్యవతి, సుజాత తదిత రచయితలు అవార్డు అందజేసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కవులు, కళాకారులు, రచయితలు పాల్గొన్నారు.